TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 271 | గురువారం ,జూన్ 5 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# కొత్త రేషన్ కార్డుల దందా!

- మధ్యవర్తులుగా మీ సేవ కేంద్రాల ఆపరేటర్లు
- కొంత ముట్టజెప్పితే చేతికి పక్షం రోజుల్లో కార్డు
- లేనిపక్షంలో పెండింగ్‌లో క్షేత్రస్థాయి విచారణ
- ఇదీ గ్రేటర్‌లో కొత్త రేషన్‌కార్డుల పరిస్థితి

హైదరాబాద్ డెస్క్:

గ్రేటర్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల దందా బాహాటంగా కొనసాగుతోంది. సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడంతో పేదలు పెద్ద ఎత్తున మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెల్ల రేషన్‌కార్డు (ఆహార భద్రత)తో ముడిపడి ఉండడంతో ప్రాధాన్యం పెరిగినట్లయింది.

దీంతో పేద కుటుంబాలు మీ సేవ కేంద్రాలను ఆశ్రయించి కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థా విచారణ మాత్రం ముందు సాగడం లేదు. దరఖాస్తుదారుల అవసరాన్ని సొమ్ము చేసుకునేందుకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు దళారులుగా అవతారమెత్తి కనీసం కొంత ఖర్చు (రూ.3000 నుంచి 5,000 వరకు) భరించేందుకు సిద్ధమైతే పక్షం రోజుల్లో క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయించి కార్డు చేతిలో పెడతామని పేదలను నమ్మిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పౌర సరఫరాల సిబ్బంది సైతం మధ్యవర్తుల ద్వారా వ చ్చిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులుగా సిఫార్సులు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిఫార్సులు లేని దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడం గమనార్హం.

**2.66 లక్షలకుపైగా దరఖాస్తులు**

గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాల పరిధిలో రెండు నెలలుగా కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా సుమారు 2.66 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పదేళ్లలో పెద్దగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొత్త కార్డుల కోసం తాకిడి పెరిగినట్లయింది.

పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న మొత్తం దరఖాస్తుల్లో ఇప్పటి వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తయి పదిశాతం మించి కార్డులు కూడా మంజూరుకు నోచుకోనట్లు తెలుస్తోంది. మెజార్టీ దరఖాస్తులు పెండింగ్‌లో మగ్గుతుండగా, సిఫార్సు దరఖాస్తులు మాత్రం స్పీడ్‌గా విచారణకు నోచుకొని మంజూరు అవుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

2లో..

## బీజేపీ నేత మాగం రంగారెడ్డి అనారోగ్యంతో మృతి



హైదరాబాద్:
బీజేపీ సీనియర్ నేత మాగం రంగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం (జూన్4) ఉదయం రంగారెడ్డికి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాగం రంగారెడ్డి తుది శ్వాస విడిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా మాగం రంగారెడ్డి పనిచేశారు. మాగం రంగారెడ్డి మృతిపట్ల పలువురు బీజేపీ నేతలు సంతాపం తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ ఆశావాహుల నుంచి దరఖాస్తులు తీసుకునే బాధ్యతను మాగం రంగారెడ్డి నిర్వహించారు.మాగం కుటుంబానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీనేత ఈటెల రాజేందర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీలు



ఇంటర్నెట్ డెస్క్:
తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా, ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా కొనసాగనున్న శిఖా గోయల్, చార్మినార్ రేంజ్ డీఐజీగా తఫ్సీర్ ఇక్బాల్, మెదక్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా చైతన్యకుమార్ బదిలీ అయ్యారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

- ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ
- డైట్ కాంట్రాక్టర్ తొలగింపు
- కలుషిత ఆహారంతోనే రోగులకు అస్వస్థత: నిజనిర్ధారణ కమిటీ



ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ఉదయం ఆసుపత్రిని సందర్శించారు. సంఘటనకు గల కారణాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితను అడిగి తెలుసుకున్నారు.

హైదరాబాద్/శ్రీనగర్‌కాలనీ:
ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో కలుషితాహారం తిని ఒకరు మృతి చెందడంతోపాటు 92 మంది అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న వైద్య,

2లో..



2లో..

## తెలంగాణ టెట్-2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్:
తెలంగాణలో టెట్-2025 పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. ఈ మేరకు షెడ్యూల్ విడుదలైంది.



## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

### కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు

- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

జోగులాంబ గద్వాల,జూన్4:
ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు.

2లో..



## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

» వేములవాడ కోడెల మృతి దారుణం
» ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
» మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,జూన్4:
కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

2 లో

## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు





- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,జూన్4:
రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు.

మిగతాది 2లో

## నోరున్న కార్పొరేటర్లకే నిధులిచ్చే పద్ధతి మారాలి: ఎంపీ ఈటల



హైదరాబాద్:
జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా కొనసాగుతోంది. హైదరాబాద్ మహా నగరంలో సమస్యలపై కార్పొరేటర్లు , ఎక్స్అఫిషియో సభ్యులు, మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులంతా కలిసి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో వీధి దీపాలు, నాలాల విస్తరణ, వరదల విలయం, ట్రాఫిక్ ఇబ్బందులు సహా పలు అంశాలపై ప్రశ్నలు, సమాధానాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భాజపా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. నగరంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద సమస్యలు పరిష్కరించాలని సూచించారు. నోరున్న కార్పొరేటర్లకే నిధులిచ్చే పద్ధతికాకుండా.. పార్టీలతో సంబంధం లేకుండా సమస్యలు ఉన్న అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవంలో కేంద్రం సహకారానికి ఈటల కృషిచేయాలని అడగ్గా.. అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక ఆర్‌వీ కర్ణన్ తొలిసారి హాజరయ్యారు.

## అంగన్ వాడీల్లో ఎగ్ బిర్యానీ!!

### వారంలో రెండు, మూడు సార్లు..

» పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు
» కేంద్రాల్లో 57 రకాల ఆట వస్తువులు
» ప్లే స్కూల్స్ కు దీటుగా మార్పు
» చిన్నారులకు సీతక్క గుడ్ న్యూస్
» సెల్ఫీ విత్ అంగన్వాడి సక్సెస్ చేయాలి
» గర్భిణులు, బాలింతల కోసం బెంచీలు
» సెంటర్లకు అధునాతన మొబైల్స్




హైదరాబాద్:
రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందించనున్నారు. వారానికి రెండు, మూడు సార్లు వడ్డించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మిగతాద్ది 2 లో

# తెలంగాణ టెట్-2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. 9 రోజుల పాటు రెండు సెక్షన్స్‌లో పరీక్షలు జరగనున్నాయి.ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

పరీక్షల నిర్వహణ తేదీలు, సెషన్లు, సబ్జెక్టులు, జిల్లాల వివరాలతో పాఠశాల విద్యాశాఖ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. కాగా, ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ దరఖాస్తులను స్వీకరించారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి టెట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు- చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.

# కొత్త రేషన్ కార్డుల దందా!

మొదటిపేజీ తరువాయి

ప్రజాపాలన దరఖాస్తుల పరిస్థితి సైతం..

ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల ఆధారంగా సర్వేలో విచారణ పూర్తయిన వాటికి కూడా మధ్యవర్తుల సిఫార్సులు లేకుండా మోక్షం లభించడం లేదు. విచారణ పూర్తయిన దరఖాస్తులకు సిఫార్సు ఉంటే మాత్రం కార్డులు ఠంచన్‌గా మంజూరవుతున్న సంఘటనలు అనేకం. మిగితావి పెండింగ్‌లో మగ్గుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం సుమారు 5.73 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. సమగ్ర సర్వే ద్వారా మొత్తం 22 లక్షల కుటుంబాల వివరాలు సేకరించారు.

అందులో రేషన్ కార్డులు లేని సుమారు 83 వేల కుటుంబాలను గుర్తించారు. వాటిపై నిబంధల ప్రకారం విచారణ నిర్వహించి 70 శాతం కుటుంబాలుగా అర్హులు అని తేల్చారు. పారదర్శకత కోసం వార్డు సభల్లో లబ్ధిదారుల జాబితాను ప్రకటించిన తర్వాతే కార్డుల మంజూరుకు సిఫార్సు చేయాలని జీహెచ్‌ఎంసీ భావించినప్పటికీ.. తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో వార్డు సభలు వాయిదా పడి ప్రక్రియ ముందుకు సాగలేదు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లేని శివారు ప్రాంతాల దరఖాస్తుదారుల్లో అర్హుల జాబితా ప్రకటించారు. వాటి మంజూరుకు కూడా మధ్యవర్తుల సిఫార్సు తప్పడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

# ప్రజా విప్లవంలో కొట్టుకుపోయిన నియంత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజని అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా ఏడాది గడించింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జూన్ 4.. ప్రజా తీర్పు దినం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టు-కుపోయిన రోజు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు' అని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్' అని సీఎం రాసుకొచ్చారు.

# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు

నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

మొదటిపేజీ తరువాయి

అస్వస్థతకు గురైన రోగులను పరామర్శించిన ఆయన, జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. కాగా, ఆసుపత్రికి కలుషిత ఆహార పదార్థాలను సరఫరా చేసిన డైట్ కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగించాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.అధికారులు అస్వస్థతకు గురైన వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ నెల రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అందించిన ఒక స్వీట్ వల్లే ఇది జరిగిందని వైద్య సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఇతర ఆహార పదార్థాలతోపాటు వాటి శాంపిల్స్ కూడా పరీక్షలకు పంపించామని మంత్రి తెలిపారు.పరీక్షల అనంతరం వచ్చిన నివేదిక ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిజనిర్ధారణకోసం డీఎంఈతో కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగడం, ఓ రోగి చనిపోవడం బాధాకరమని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**కలుషిత ఆహారం వల్లే ఘటన..**

రోగుల అస్వస్థతకు ప్రధాన కారణం కలుషిత ఆహారమేనని నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. డీఎంఈ డాక్టర్ రాజేంద్రకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితలు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ పద్మజను ఆ విధులనుంచి తప్పించి.. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది. అలాగే ఆమె స్థానంలో ఉస్మానియా ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ బి.శంకర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేస్తూ ఆందోళన

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# అంగన్ వాడీల్లో ఎగ్ బిర్యానీ!! వారంలో రెండు, మూడు సార్లు..

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఇస్తున్న భోజనాన్ని మరింత రుచికరంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు.ఇవాళ రాజేంద్ర నగర్ లో నిర్వహించిన తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమధన సదస్సులో ఆమె మాట్లాడారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. బడి గంట తరహాలో అంగన్వాడి కేంద్రాల్లోనూ బెల్సును తీసుకురావాలని సూచించారు. ఉదయం గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు.అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. పిల్లలు ఉల్లాసంగా గడిపేలా 57 రకాల ఆటవస్తువులను అంగన్ వాడీ కేంద్రాల్లో అందుబాటులో పెడతామని తెలిపారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మూలంగా కాస్త ఆలస్యమైందని, త్వరలో ఆ పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు.అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు నేల మీద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను తొలగించేందుకు అంగన్వాడి కేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రస్తుతం వినియోగిస్తున్న మొబైల్ స్థానంలో అధునాతన మొబైల్స్ ను త్వరలో అందజేస్తామన్నారు.

అంగన్వాడి కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపునకు, మేధో వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. అంగన్ వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ దీటుగా తీర్చిదిద్దబోతున్నట్టు ఆమె వివరించారు. అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్ ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని మంత్రి వివరించారు.

ఇందిరమ్మ అమృతం ద్వారా కౌమార బాలికలకు పోషకాలతో కూడిన చిక్కిలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. అంగన్వాడీలు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

మన వెలుగు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY

గురువారం ,జూన్ 5 ,2025

# కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది

**- కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన**

**- పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04**

11 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ – అమృత కాలం" పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి – ఇవే మా లక్ష్యాలని తెలిపారు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని అన్నారు. ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూరు వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ పై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు.ప్రజలు మోదీని విశ్వసిస్తున్నారని తెలిపారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలని తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుందన్నారు. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పాలి, అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇది ప్రతి కార్యకర్త బాధ్యతని అన్నారు. ఈ రోజు పార్టీ కోసం కష్టపడితే, రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముంటుందని తెలిపారు. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలన్నారు. ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలని, ఇది పార్టీని బలోపేతం చేయడమే కాదు, దేశాన్ని బలోపేతం చేయడమూ" అని అన్నారు. ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగొట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్, బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో వికసిత్ భారత్ అమృత కాలం పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 11 ఏళ్లుగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయక త్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి %–% ఇవే మా లక్ష్యాలు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి అన్నారు.ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూరు వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ గారిపై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయి. ప్రజలు మోదీ గారిని విశ్వసిస్తున్నారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలని తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుంది. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పాలి, అవగాహన కల్పించాలి. ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు.ఈరోజు మీరు పార్టీ కోసం కష్టపడితే, రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముం టుంది. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలి. ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలి. ఇది పార్టీని బలోపేతం చేయడమే కాదు, దేశాన్ని బలోపేతం చేయడమూ" అన్నారు.ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగొట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్,బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# అనాధ శవానికి అంత్యక్రియలు

**- దిక్కులేని అనాధకు బంధువై**

**- మానవత్వం చాటిన- ఓరుగంటి బిక్షమయ్య**

**పినపాక (మన వెలుగు) జూన్ 04 :**





అశ్వాపురం: మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గత మూడు రోజుల క్రితం నుండి ఎక్కడి నుండో వచ్చి వాడి పడేసిన ప్లాస్టిక్ ఇనుము ను సేకరిస్తూ అది అమ్ముకుని వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తూ ఇక్కడే ఉంటున్నారు భార్యాభర్తలు మంగళవారం రాత్రి ఆమె భర్త అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు భర్త మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో భర్త శవం పక్కన కూర్చుని మాకు ఎవరు లేని దిక్కులేనివారమని భర్త శవం పక్కన కూర్చుని ఏడుస్తుం డటం గమనించిన కొందరు అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య చెవిలోకి చేర్చారు విషయం తెలుసుకున్న ఓరుగంటి బిక్షమయ్య ఉన్నపలంగా తన పనులని పక్కకు పెట్టి ఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితులు పరిశీలించి వివరాలు తెలుసుకొని వెంటనే ఎంపీడీవో సహకారం అశ్వాపురం గ్రామపంచాయతీ సెక్రెటరీ మల్లేష్ వారి సిబ్బంది సహాయంతో ఆ దిక్కులేని కుటుంబానికి దిక్కై మృతుడికి బంధువై అంత్యక్రియలు నిర్వహించాడు ఓరుగంటి బిక్షమయ్య ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కదిలించింది. మనసులను కరిగించింది.. ఓరుగంటి బిక్షమయ్య మంచి మనుసుకు ప్రతి ఒక్కరూ చేతులెత్తి దండం పెట్టేలా చేసింది. శభాష్ బిక్షమయ్య అంటూ ప్రశంసలు వర్షం కురిపించాడు మండల ప్రజలు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**



డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీ చౌక్ వద్ద మంగళవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా.. శంకర్ అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపినట్లు గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ హాజరు పర్చగా రెండురోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఎండి ఖాజామీయాకు మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ పరామర్శ

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**



మహబూబాబాద్ జిల్లా నరసింహులు పేట మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఖ ా జ ా మీ ం య ా సతీమణిమహమ్మద్ సాబేర బేగం ఆనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ శాసన సభ్యులు డిఎస్ రెడ్యానాయక్ ఎండి ఖాజమియా స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఖాజమియాను ఓదార్చారు వారివెంట బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ కార్యకర్తలు పెండెం యాదగిరి సన్నటి సమ్మయ్య గండి సతీష్ తదితరులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ లో లైబ్రరీని ఏర్పాటు చేయాలి సిపిఐ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**



నిజామాబాద్ నగరంలో సిపిఐ 33 వ డివిజన్ శాఖ మహాసభ అశోక్ నగర్ లో జరిగింది ఈ మహాసభల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ ప్రజలు కార్మికులు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. మురికివాడ అభివృద్ధికై పాలకులు ప్రత్యేక దృష్టి కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.33 వ డివిజన్లోని అశోక్ నగర్ లో విద్యార్థుల,యువకుల కోరిక మేరకు లైబ్రరీను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలలో సిపిఐ జిల్లా నాయకులు కె.రాజన్న, నగర నాయకులు ఆలి ఇమ్రాన్, ఫిరోజ్, మహిళా నాయకురాలు మంజుల మరియు రఘురాం ప్రసంగించడం జరిగింది. ఈ మహాసభలో సిపిఐ 33 వ డివిజన్ కార్యదర్శిగా సక్కి సురేష్ ను ఎన్నుకోవడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లను పట్టుకున్న పోలీసులు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**



నిజామాబాద్ మహారాష్ట్ర నుంచి నగరానికి అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నుంచి జీఎస్టీ చెల్లించకుండా అక్రమం గా నగరానికి తీసుకు వస్తున్న సిగరెట్లను పట్టుకున్నారు. వీటి విలువ సూమరు రూ.20 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అనంతరం కమర్షియల్ ట్యాక్స్ అప్పగించారు. కాగా. నిజామాబాద్ నగరానికి చెందిన ఇద్దరు మార్వాడీ వ్యాపారులు మహారాష్ట్ర నుంచి తక్కువ రేట్లకు సిగరెట్లు తీసుకు వస్తున్నట్లు తెలిసింది. వీరు అక్కడి నుంచి తక్కువ ధరకు తెచ్చి ఇక్కడ ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# డివిజన్ 15లో వందరోజుల స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**

తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన వందరోజుల స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం డివిజన్ 15లో శానిటేషన్ సిబ్బంది రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట డ్రైనేజీలను క్లీన్ చేయుట నిల్వ ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న నీటిలో ఆయిల్ బాయిల్స్ వేయుట, రోడ్స్ స్వీపింగ్ మొదలగు కార్యక్రమాలు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జయ కుమార్ పర్యవేక్షణలో చేపట్ట డం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ తెలిపారు. స్పెషల్ సానిటేషన్ ప్రోగ్రాం నిరంతర ప్రక్రియ అని 100 రోజుల వరకు కొనసాగుతుందని తెలిపారు. కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి ముందు నీరు నిలువ ఉంచకూడదని చెత్తాచెదారం వెంటనే తడి చెత్త పొడి చెత్త డబ్బాలలో వేయాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉంటే మలేరియా ఇతర జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు.

# డ్రైవర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న బీపిసిఎల్ డిపో డిఎం

**- మాకు ఆదివారం సెలవు కావాలని**

**- తొందరగా బిల్లులు ఇవ్వాలని**

**- బీపీసీఎల్ డిపో ముందు ధర్నా చేసిన డ్రైవర్లు**

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 04 :**







బీపిసిఎల్ డిపో డిఎం, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంటూ మమ్మల్ని కనీసం మనుషులుగా కూడా చూడడం లేదంటూ బిపిసిఎల్ డిపో ముందు ఆందోళనకు దిగిన డ్రైవర్లు. మాకు భార్య పిల్లలు ఉన్నారు మా పిల్లలతో సరదాగా గడపకుండా ఆదివారం కూడా డ్యూటీ చేపిస్తున్నారు అంటూ మండిపడుతున్న డ్రైవర్లు. మాకు ఆదివారం సెలవు కావాలని, అలాగే బిల్లులు తొందరగా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఇదేంటని ఎవరైనా అడిగితే వారి ఐడి కార్డులు తీసుకొని వారి బండ్లు లాక్ చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. లాక్ చేసిన బండ్లను తొందరగా అన్లాక్ చేయాలని, డ్యూటీకి వస్తే డిపో వాళ్లతో డ్యూటీకి రాకపోతే ట్రాన్స్పోర్టర్లతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిపో లోపల కనీస వసతులు కరువయ్యాయని, లైన్లో బండ్లను గంటలు తరబడి ఆపకుండా చూడాలని,అలాగే గంటలోపు బిల్లులు ఇవ్వాలని, లేనిపక్షంలో మళ్లీ ధర్నాకు దిగుతామని డ్రైవర్లు హెచ్చరించారు.

# నాట్య మయూరి విభ శ్రీ

**- కూచిపూడి నృత్య కళాకారినికి కలెక్టర్ అభినందనలు**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**

ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరి పేట కళా నిలయం లో జరిగిన 40 వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ సంగీత నాట్య కళారూపాల పోటీలలో పాల్గొని 10 సంవత్సరాల వయసులో కూచిపూడి నృత్య విభాగంలో తరంగం నృత్య ప్రదర్శనకు ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డ్ ఇందూరి జిల్లా వాసి అయిన తేలి విభ శ్రీ సొంతం చేసుకుంది.నగరంలోని శ్రీ కరణం శ్రీనివాస్ గారి నాట్య తరంగిణి కళాశాల లో ప్రత్యేక నృత్యం అభ్యసించింది. తరంగం – ప్లేటు పై నిలబడి తల పై చెంబుతో కృష్ణం కలయ సఖి నృత్యాన్ని చేస్తూ ప్రేక్షకులను అబ్బుర పరుస్తూ కళా నిలయం – చిలకలూరిపేట లో ప్రశంసలు పొందినది.చిన్నారి విభా శ్రీ ఇటు శాస్త్రీయ నృత్యాన్నీ మరియు పాశ్చాత్య నృత్యాన్నీ రెండు కళ ల్ని ప్రోత్స హిస్తున్న తల్లి దండ్రులైనా (విజయ్ కుమార్ – ప్రసన్న ) కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 04 :**

జువ్వాడి భవన్ లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నరసింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు డా బెజ్జారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న శ్రీనివాస్ కి ఉన్నతమైన పదవులు రావాలని నర్సింగరావు అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి ఆకుల లింగరెడ్డి అంజిరెడ్డి జెట్టి లక్ష్మణ్ కంబ సురేష్ అవుట్ల లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి రేషన్ పంపిణీకి

**- రేషన్ షాపులకు పరుగులు తీస్తున్న లబ్ధిదారులు**

**- రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు తప్పని పడిగాపులు**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :** గతంలో నెలకు ఒక సారి రేషన్ బియ్యాన్ని అందజేసే పౌరసరఫర శాఖ అధికారులు.. వర్షకాలం ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలనే నిర్ద యించారు. దీంతో వినియోగదారులకు జూన్, జూలై, ఆగష్టు నెలలకు సంబంధించి రేషన్ అందజేస్తున్నారు.రేషన్ దుకాణాలు కిటకిటలాడాయి. అయితే ఒక్కో లబ్ధిదారునికి బియ్యం అందజేసేందుకు 20-30 రేషన్ పంపిణీ షురూ మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ సోమవారం ప్రారంభమైంది. జూన్, జులై, ఆగష్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి అందజేస్తుండటంతో 20 నిమిషాల సమయం పడుతుండటంతో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. మూడు నెలలకు సంబంధించి మూడు సార్లు వేలిముద్ర తీసుకోవడంతో పాటు మూడు సార్లు తూకం వేయాల్సి వస్తుంది దీంతో తీవ్ర ఆలస్యమవుతుంది.నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 751 రేషన్ షాపులు ఉండగా.. 4,03,510 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి భారీ వర్షాలు, వరదలున్నట్లు వాతావరణ శాఖ ముందస్తు సూచన నేపథ్యంలో మూడు నెలల రేషన్కోటాను ఒకేసారి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సరిపడా బియ్యాన్ని సైతం ఆయా రేషన్ కార్డులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. కాగా మూడు నెలల కోటా ఒకేసారి తీసుకోవ డానికి నెలకోసారి చొప్పున వేలిముద్ర, తూకం మూడు సార్లు తీసుకోవాల్సి వస్తుండటంతో పంపిణీ ఆలస్యమవు తుంది. ఒక్కో లబ్ధిదారుడికి బియ్యం అందజేసేందుకు 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది. దీంతో ఉదయం 8 గంటలకు రేషన్ షాప్నకు వెళ్తే బియ్యం తీసుకునే వరకు దాదాపు 12 గంటల వరకు సమయం పడుతుంది. సాధారణ రద్దీ ఉంటేనే నాలుగు గంటలు పడుతుంది. ఎక్కువ మంది ఉంటే మరింత సమయం పడుతుంది. ఒకే సారి వేలిముద్ర తీసుకొని మూడు నెలల కోటా బియ్యం సైతం ఒకేసారి తూకం వేసి అందజేస్తే కొంత వేగంగా పంపిణీ పూర్తయ్యే అవకాశం ఉందని రేషన్ డీలర్లు కోరుతున్నారు. ఈ విషయమై రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నెల రోజుల పాటు బియ్యం పంపిణీ కొనసా గనుందని, అందరికీ రేషన్ బియ్యం అందే వరకు దుకాణా లు తెరిచే ఉంటాయని అధికారులు సూచిస్తున్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04 :**



జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# మాదాపూర్, నల్లూర్, కిసాన్ నగర్ రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న కలెక్టర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 04** భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ముప్కాల్ మండలం నల్లూర్, కిసాన్ నగర్ గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనవచ్చని తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి లో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సమయపాలన పాటిస్తూ, అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్క రించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ కిరణ్మయి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి




**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 04 :** బుధవారం మాజీ ఎమ్మెల్యే సుప్రీంకోర్టు అడ్వకేట్, స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదుల బృందం నిర్వహించగా తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, సెక్రటరీ విజారత్ అలీ ఆయన చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన తనయులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ మరియు ఆయన సహచర న్యాయవాద బృందం పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం

**- ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 04 :** జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం అని జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.ప్రతినెలా నాలుగవ తారీఖున జరిగే సాధారణ సమావేశం బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహ్మద్ అజీమ్ లు మాట్లాడుతూప్రెస్ క్లబ్ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా సభ్యులందరికీ 15 లక్షల రూపాయల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. ఇట్టి ఇన్సూరెన్స్ లోని ప్రయోజ నాలు యాక్సిడెంటల్ డెత్ కి 15 లక్షలు, శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, పాక్షిక శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, అత్యవసర వైద్యానికి లక్ష రూపాయలు, విద్యా ప్రయోజనానికి లక్ష రూపాయలు, వివాహ ప్రయోజ నానికి లక్ష రూపాయలు, అంత్యక్రియల ఖర్చుకు 5000 రూపాయలు, ఏదైనా ఎముకలు విరిగినప్పుడు 25 వేల రూపాయలు, కాలిన గాయాలకి 10000 రూపాయలు, పాలసీదారుడు కి హాస్పిటల్ లో రూమ్ కోసం రోజుకి ?1000 రూపాయలు చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఐసీయూలో ఉన్న పేషెంట్ కోసం రూమ్ కి 2000 రూపాయల చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్న స్కీమ్ సభ్యులందరికీ చేయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మార్వో వరంధన్**




**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 04 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారత్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ఎమ్మార్వో వరంధన్ కోరారు. బుధవారం రోజున గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో భూభారతి మండల ఎమ్మార్వో వరంధన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. భూ సమస్యలు భూభారతి కార్యక్రమంలో ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో రాపల్లి గ్రామస్తులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరంధన్ ఆర్ ఐ అనూష గ్రామ పంచాయతీ కార్యదర్శి శేకర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏయంసి డైరెక్టర్ కొక్కుల జలంధర్ విజయ్ మారపెల్లి అర్జున్ రాజేందర్ లచ్చయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ ఇంటి కల నెరవేరుతుంది

- **మాజీ కౌన్సిలర్ సరిత యాదగిరి యాదవ్**
- **ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త**
- **ఇల్లులేని పేదవానికి ఇళ్ళు ఇప్పించేందుకు కృషి**



షాద్ నగర్: కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ ఇళ్ల సహకారం అవు తుందని, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపగడపకు వెళ్లి ఇళ్ళు లేని నిరు పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేందుకు కృషి చేస్తున్నట్లు షాద్నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. బుధవారం రోజు షాద్నగర్ మున్సిపల్ పరిధి 22వ వార్డు రతన్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన పనుల ను స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపగడపకు చేర వేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మున్సిపల్ అధికారులు ఇచ్చిన ఆదేశానుసారం పనులు త్వరగా పూర్తిచేసుకుని సగర్వంగా సమాజంలో తిరగవచ్చునని ఆమె తెలిపారు. 22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాజీ కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు నాల్గువిడతల్లో ఇంటి నిర్మాణ డబ్బులను లబ్ధి దారులకు అందించడం జరుగుతుంది అన్నిఆమె తెలియజేశారు.

1st 100000 బేస్మెంట్
2nd. 125000 గోడలు
3rd 175000 స్లాప్
4th. 100000 ఫెన్సింగ్

మొత్తం 500000 పూర్తి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందుతుందని లబ్ధిదారులకు మాజీ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బ శీను, నరసింహులు యాదవ్, కూరగాయల లక్ష్మణ్, కాపర్తి రాజు , కని వేట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బృందం ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో



**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 04 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్ రెవెన్యూ గ్రామాలకు వచ్చి పరిశీలించడం జరిగింది తహశీల్దార్ నేతృత్వంలోని బృందం'ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో'కొత్త రెవెన్యూ చట్టంపై అవగాహన,భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడంతో పాటు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి -2025 చట్టాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.ఈ చట్టంపై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజక్టు కింద జిల్లాకో మండలాన్ని ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహించారు. తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 04:00 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

## లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.

# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు




ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# హార్డ్‌డిస్క్ ఇంకా నా చేతికి రాలేదు..

## మరోసారి స్పందించిన మంచు విష్ణు



'కన్నప్ప' చిత్రం హార్డ్‌డిస్క్ మాయంపై కథానాయకుడు మంచు విష్ణు మరోసారి స్పందించారు. ఇంకా అది తన చేతికి రాలేదని తెలిపారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు దీని గురించి మాట్లాడారు. ఇంత గొప్ప సినిమా పూర్తి చేశానంటే అది శివలీల అని అన్నారు. "ముంబయిలో ఉన్న 8 కంపెనీలు 'కన్నప్ప' వీఎఫ్ఎక్స్ పనులు చేస్తున్నాయి. వాటిలో ఒక కంపెనీ ఇక్కడ ఉన్న దానికి ఆన్‌లైన్‌లో కొంతభాగం పంపింది. అది క్లారిటీగా రాలేదు. దీంతో రెండోసారి అప్‌లోడ్ చేసి పంపింది. ముందుజాగ్రత్త కోసం వాళ్లు ఒక హార్డ్‌డిస్క్ కూడా పంపారు. నాన్నగారి ముగ్గురి పిల్లలకు సంబంధించి ఏ పార్సిల్ వచ్చినా ఆ ఇంటికే వస్తుంది. అక్కడ ఉండే మేనేజర్లు వచ్చిన పేరు బట్టి, ఎవరిది వాళ్లకు అందజేస్తారు. మా కంపెనీ జీఎస్టీ రిజిస్టర్ అడ్రస్ కూడా నాన్నగారి ఇంటిదే ఉంటుంది. అక్కడికి 'కన్నప్ప' పార్సిల్ వచ్చినప్పుడు రఘు అనే వ్యక్తి చరిత అనే ఆవిడకు దాన్ని తీసుకోమని చెప్పారట. ఆవిడ దాన్ని తీసుకొని వెళ్లిపోయారు. ఆ తర్వాత మాకు తెలిసిన విషయం ఏంటంటే.. వీళ్లిద్దరూ మనోజ్‌తో ఉంటారట. అక్కడ పని చేస్తారో.. లేదో మాకు తెలియదు. ఆయనతో ఉంటారని మాత్రం తెలిసింది. హార్డ్‌డిస్క్ కూడా అక్కడే ఉందని తెలిసింది. పోలీసు కంప్లైంట్ ఇచ్చాం. అప్పటికీ మధ్యవర్తితో చెప్పి పంపాము. అయినా ఇవ్వమన్నారు. దీంతో పోలీసులను ఆశ్రయించాం. పోలీసులకు మొత్తం వివరించాం. వాళ్లకు అంతా తెలుసు. వాళ్లు విచారణ చేసి పూర్తి వివరాలు చెబుతారు. ఇప్పటివరకూ ఇంకా హార్డ్‌డిస్క్ నా చేతికి రాలేదు. పాస్‌వర్డ్ ఉంది కాబట్టి సేఫ్ అనుకుంటున్నా. కానీ, ఏ పాస్‌వర్డ్ అయినా.. 99శాతం మాత్రమే సేఫ్. 100 శాతం సేఫ్ కాదు" అని తెలిపారు.

**రూ.15 కోట్లు వృథా.. కాస్ట్లీ మిస్టేక్..**

ఇక ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిందని మంచు విష్ణు చెప్పారు. ఆ బడ్జెట్ మొత్తం ఆన్‌స్క్రీన్ మీద కనిపిస్తుందని తెలిపారు. ఎంత ఖర్చు పెట్టామనేది ఇప్పుడు వెల్లడించనని అన్నారు. "వీఎఫ్ఎక్స్‌కు ఇంత ఖర్చు అయి ఉండకూడదు. కానీ, దానికి చాలా బడ్జెట్ అయింది. ఒక చిన్న తప్పు వల్ల సుమారు రూ.15 కోట్లు వృథా అయింది. కాస్ట్లీ మిస్టేక్ చేశాం" అని తెలిపారు.



# దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సీరిస్

## పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.





## 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

# నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.